ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 25 మార్చి, 2026 | పేజీలు :08

# పారదర్శక ఓటరు జాబితా కోసమే 'సర్'

## రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**ప్రజాపక్షం/కరీంనగర్ :** ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక సమగ్ర సవర (SIR)ను ఎన్నికల సంఘం చేపట్టిందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇందుకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు రాజకీయ పార్టీలు నియమించుకునే బిఎల్ఎల పాత్ర కూడా కీలకమని అన్నారు. 1951 నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు. ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు. ఎవరూ అపోహకు గురి కావద్దని సూచించారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.రమణారెడ్డి (బిజెపి), అబ్దుల్లా అసీం, సయ్యద్ బర్కత్ అలీ, సయ్యద్ (ఏఐఎంఐఎం), సాతినేని శ్రీనివాస్ (బిఆర్ఎస్), ఈ.రవీందర్ (టిడిపి), నాంపల్లి శ్రీనివాస్ (బిజెపి) ఎం.వాసుదేవ రెడ్డి (సిపిఐ(ఎం)), రామిడి తిరుపతిరెడ్డి వి.నర్సింగం (ఐఎన్సి) పాల్గొన్నారు.

## కలెక్టర్ గరిమ అగ్రవాల్

### పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, తరువాయి 2లో

# టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి





# బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

**ప్రజాపక్షం/తలమడుగు :** పేరుకే మండల కేంద్రం.. పనుల రిత్యా పెద్ద గ్రామ పంచాయతీ.. కానీ ప్రయాణికులకు కనీస వసతులు కల్పించడంలో మాత్రం తలమడుగు వెనుకబడే ఉంది. మండల కేంద్రంలో బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండనక, వాననక బస్సుల కోసం దుకాణాల ముందు, చెట్ల నీడన పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపిడిఓకార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌లకు నిత్యం వందలాది మంది ప్రజలు వస్తుంటారు. అలాగే వివిధ పాఠశాలలు, కళాశాలలకు వచ్చే విద్యార్థులు, మహిళా ఉద్యోగులు సైతం బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. కనీసం తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడంతో మహిళలు, వృద్ధులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఒకటి, రెండుకు వెళ్లాలన్నా ప్రైవేట్ ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పాలకులు గొప్పలు చెబుతున్నా, వసతులు కల్పించడంలో విఫలమయ్యారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తలమడుగులో బస్టాండ్ నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎంసిహెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2





2

# కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి

# అకాల వర్షం... రైతులకు తీవ్ర నష్టం



**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళ వారం కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. పిడుగులతో కూడిన వడగళ్ల వర్షంతో చేతికొచ్చిన పంట నేలపాలయింది. అప్పులు చేసి సాగుచేసిన పంట కళ్ళముందే నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురై య్యారు. మండలంలోని అడవిపదిర, రంగంపేట, భూక్యతండా, బాబాయిచెరు వుతండా, బావుసింగ్ నాయక్ తండాలలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవా లని, జరిగిన పంట నష్టాన్ని అంచనవేసి నష్ట పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేశారు.

# మెగా లోక్ అదాలత్ సద్వినియోగం

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ఈనెల 28న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్‌ను కక్షిదారులు వినియోగిం చుకుని తమ కేసులను రాజీ కుదుర్చుకో వాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొ న్నారు. లోక్ ఆదాలత్‌లో ఉన్న కేసులపై పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వ హించి మాట్లాడారు. లోక్ ఆదాలత్‌లో క్రిమినల్, సివిల్, ఆస్తి విభజన, కుటుంబ కేసులు ఇలా రాజీపడదగిన కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రాజీ మార్గమే రాజ మార్గ మని జ్యూడిషియల్ శాఖ కల్పించిన ఈ అవ కాశాన్ని ప్రతి ఒక్కరూ సదినియోగం చేసు కోవాలని సూచించారు. జిల్లా పోలీస్ అధి కారులు, కోర్టు విధులు నిర్వహించే అధి కారులు రాజీ పడే కేసులను గుర్తించాల న్నారు. బాధితులకు సత్వర న్యాయం అందుతుందని ఎస్పీ వివరించారు.

# రైతులకు తోడుగా ఎమ్మెల్యే సత్యం

**ప్రజాపక్షం/చొప్పదండి :** ఎలాంటి సమస్య అయినా సరే అడగగానే తీర్చే నాయకులున్నంత కాలం అభివృద్ధి పరు గులు పెడుతుంది అనడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరే సాక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ పేర్కొన్నారు. రైతుల కోరిక మేరకు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని వారం రోజు ల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మె ల్యే కొనుగోలు కేంద్రం ఏర్పాటులో ఎలాం టి జాప్యం జరిగినా రైతులు నష్టపోకుం డా ఉండాలనే సదుద్దేశంతో 24 గంటల్లో నే కరీంనగర్ జిల్లాలోనే ఏకైక మక్కల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి వ్యవ సాయ మార్కెట్‌కు కేటాయించారన్నారు. మండల రైతుల పక్షాన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే శారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులున్నా నేరుగా తమకు తెలియజేయాలని, రైతు లకు వెన్నంటి ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు చైర్మన్ మహేష్ తెలిపారు.

# టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి

(మొదటిపేజి తరువాయి)

వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అంది స్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొని యాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవ లపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నా మని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించా లని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలి పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిహెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** గర్భిణీ మహిళలకు ఎం.సి.హెచ్ ద్వారా మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రం పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రసవానికి దగ్గర్లో ఉన్న గర్భిణుల వివరాలు తప్పనిసరిగా మన ఈ.డి.బీ రిజిస్టర్ లో నమోదు కావాలని కలెక్టర్ తెలి పారు.102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళ లను ఆసుపత్రికి తీసుకొని వచ్చి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 182 ప్రసవాలు ఎం.సి.హెచ్ లో జరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు మరింత పెరగాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు అందించే సమాచారం సూపర్వైజర్లు క్రాస్ చెక్ చేయాలని అన్నారు. 102 అమ్మ ఒడి సేవలు మరింత మెరుగ్గా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రసవం తర్వాత కూడా తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలిం తలకు, శిశువులకు రెగ్యులర్ టీకాలు వేయాలని కలెక్టర్ సూచించారు. మంథని ఎం.సి.హెచ్ గతంతో పోలిస్తే మెరుగ్గా పని చేస్తుందని, మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయా లని అన్నారు. ఓపి తర్వాత మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు డ్యూటీ డాక్టర్ తప్పనిసరిగా ఆసుప త్రిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుప త్రిలో అడ్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు అవసరమైన సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్యూరిటీ,నర్సింగ్ స్టాఫ్ రోగులతో ప్రవర్తించే తీరు మెరుగుపడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతమైన యూరాలజీ శస్త్ర చికిత్స :** పెద్దపల్లి జిల్లా కొలనూరు గ్రామానికి చెందిన 27 సంవత్సరాల మహిళ కడుపునొప్పితో ప్రభుత్వ ఆసుపత్రికి రాగా వైద్యులు ఆమెను పరీక్షించి, అధునాతన పద్ధతిలో కిడ్నీలోని రాయిని శస్త్ర చికిత్స ద్వారా తొలగించి డిజె స్టంట్ అమరించడం జరిగిందని సూపర్డెంట్ డాక్టర్ కే శ్రీధర్ తెలిపారు. గోదావరిఖని కి చెందిన మరో మహిళకు డిజె స్టంట్ అమర్చిన అనంతరం ఆమెకు కూడా డీజే స్టాండ్ శస్త్ర చికిత్స ద్వారా తొలగించామని తెలిపారు. ఈ రెండు ఆపరేషన్లు విజయవంతంగా చేసిన ఆసుపత్రి సిబ్బందిని ఆయన అభినందించారు.

# ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో ఏప్రిల్ 1 నుండి 3 వరకు నిర్వహించనున్న చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా కలె క్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి మంగళ వారం ఆలయ పరిసరాలను, పుష్కరిణి ప్రాంతాన్ని పరిశీ లించారు. కలెక్టర్ మాట్లాడుతూ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు తరలి వచ్చే దీక్షా పరులకు,సాధారణ భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయా లని ఈవో అంజన రెడ్డికి కలెక్టర్ సూచించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా సమగ్ర భద్రత చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.

ఆలయ పరిసర ప్రాం తాలు, మాలవిరమణ ప్రాంతాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాక పోకలు జరిగే మార్గాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా సిబ్బందిని నియమించా లని,అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజన రెడ్డి, డీఎస్పీ రఘు చందర్, ఆర్డీఓ మధుసూదన్ గౌడ్, ఎమ్మార్వో వసంత, ఆలయ ఏఈఓ హరిహరనాథ్, సూపర్డెంట్ సునీల్, మల్యాల సిఐ నీలం రవి, ఎస్సైలు నరేష్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొ న్నారు.

# జర్నలిస్టుల సహకారం అవసరం

**ప్రజాపక్షం/జన్నారం :** సమాజ మార్పులో జర్నలిస్టుల పాత్ర కీలకమని సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు పేరం శ్రీనివాస్ కొనియాడారు. మండల కేంద్రంలో నూత నంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఆయన మంగళ వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు వారధిలా పని చేయాలని కోరారు. అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్ల డంతో పాటు పారదర్శకమైన పాలన అందించడంలో ప్రెస్ క్లబ్ సభ్యుల సహకారం ఉండాలని ఆకాంక్షించారు. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంకటయ్య, కోశాధికారి శీల చంద్రశేఖర్, మందపల్లి కాంతయ్యలను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వాసాల నరేష్, ఉపాధ్యక్షులు జిల్లపెల్లి గోపాల్, సుతారి సుమలత, వినయ్ పాల్గొన్నారు.

# భీమన్నను దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ విజిలెన్స్ ఎస్పీ



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆల యాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ మండప పూజ



## పాల్గొన్న చైర్మన్ లింబాద్రి, వైస్ చైర్మన్ నవీన్

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** పట్టణంలోని వెంకట్రావ్‌పేట్ గుట్ట వద్ద రెబ్బాస్ మహేష్ ఫామ్‌హౌస్‌లో మంగళవారం హనుమాన్ మండప పూజ ఘనంగా నిర్వహించారు. 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆంజనేయుడికి పంచామృతాలతోఅభిషేకాలు. జిల్లేడు ఆకు పూజ. చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, మున్సిపల్ డి.ఈ నాగేశ్వరరావు, మేనేజర్ వెంకట లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, మైలారపు రాంబాబు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ దీక్షదారులకు, భక్తులకు అన్నప్రసాదం (భిక్ష) ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వాహనాల పనితీరుతోనే పారిశుద్ధ్య పనులు వేగవంతం

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** పారిశుద్ధ్య పనుల వేగవంతంలో వాహనాల పనితీరు కీలకమని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మున్సిపల్ వాటర్ ట్యాంక్ ప్రాంతాన్ని, చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల స్టాండ్‌ను చైర్ పర్సన్ మంగళవారం పరిశీలించారు. చెడిపోయి ఉన్న వాహనాలను పరిశీ లించి శానిటేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ పనులను మరింత వేగవంతంగా చేపట్టాలన్నారు. రిపేర్‌లో ఉన్న వాహనాలకు తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకరావాలన్నారు. కౌన్సిలర్లు లక్ష్మి, ధర్మరాజు, గంగ, రాజేష్, లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు.





## క్షయ వ్యాధిపై అవగాహన

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ వనజ ఆధ్వర్యంలో రోగులకు టీబీ వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు తమ వంతు కృషిగా టీబీ నిర్మూలనకు కృషి చేయాలని డాక్టర్ సూచించారు. అనంతరం రోగుల తో టీబీ నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు విజయభాస్కర్, సాహేజ్ సుల్తానా, పీహెచ్ఎన్ఓ హేమలత, స్టాఫ్ నర్స్ రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేశ్, సూపర్వైజర్ టి. సుశీల, ఎంపీ హెచ్ ఈ ఓ కృపాకర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రమొగిలికి సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాల గుండ్ల పల్లికి చెందిన అంబటి చంద్ర మొగిలి ఎన్నికైన సందర్భంగా వారిని సర్పంచ్ చోప్పరి సంపత్, ఉప సర్పంచ్ బోడ శ్యామలతో పాటు పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నీలం రాజేందర్, బత్తుల రాజమ్మ, నాగ భూషణం, కృష్ణకర్, లక్ష్మి , పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించండి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగర అభివృద్ధికి సహకరించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను రామగుండం మేయర్ మహంకాళి స్వామి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో సింగరేణి కార్యాలయంలో సిఅండ్ఎండిని కలిసి పూలమొక్క అందజేశారు. నగర పరిధిలో సింగరేణి ప్రభావిత ప్రాంతం ఎక్కువగా ఉన్నందున కంపెనీ సామాజిక బాధ్యతగా నగర అభివృద్ధిలో భాగం పంచుకోవాలన్నారు. రామగుండాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు కలిసిరావాలని సీఅండ్ ఎండిని కోరినట్లు మేయర్ తెలిపారు.



# మహిళా పోలీసుల సాధికారతకు వేదికగా షీ లీడ్స్

### కాన్ఫరెన్స్ విత్ విమెన్ పోలీస్ ఆఫీసర్స్ 3.0
### కరీంనగర్ పోలీస్‌ల వినూత్న కార్యక్రమం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** మహిళా పోలీసు అధికారులలో నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో కరీంనగర్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం అస్త్ర కన్వెన్షన్‌లో SHE LEADS 2026 (కాన్ఫరెన్స్ విత్ విమెన్ పోలీస్ ఆఫీసర్స్ 3.0) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ రక్షణలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేవలం అధికారం కోసం కాకుండా, రక్షణ , సేవాభావంతో బాధ్యతలు నిర్వహించాలని వారిని ప్రోత్సహించారు. ఒక రోజంతా జరిగిన ఈ సదస్సులో పలు ఆసక్తికరమైన అంశాలపై చర్చలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ కలాం (SanskritOU)చే మహిళా అధికారుల్లో మనోధైర్యాన్ని నింపే విధంగా ప్రసంగించారు. పోషకాహారం, ఆహార నియమాలు, యోగా యొక్క ప్రాముఖ్యతను దీప్తి మహిళా పోలీసు అధికారులకు వివరించారు. హుజూరాబాద్ ఏసీపీ వి.మాధవి బాధితులు, నిందితులు మరియు ఆందోళనకారుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మధ్యాహ్నం సెషన్‌లో మహిళా అధికారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, ఏసీపీ హుజూరాబాద్ వి.మాధవి, ఏసీపీ సీటీసీ వేణుగోపాల్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రజినీ కాంత్, కిరణ్ కుమార్, కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి




### కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**ప్రజాపక్షం/కరీంనగర్ :** యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కోఆపరేటివ్, డిఆర్‌డిఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువు తూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పాలకుర్తి :** భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించారు. తహసీల్ కార్యాలయం, కన్నాల ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ భారతి పోర్టల్‌లో వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికపుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాత సామగ్రిని పూర్తిస్థాయిలో విక్రయించాలన్నారు. కన్నాల పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. కన్నాల నక్కిరెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దారు సునీత, అధికారులు ఉన్నారు.

## అర్హులకు పట్టాలు ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/ముత్తారం :** అక్రమ పట్టాలను రద్దుచేసి నిజమైన అర్హులకు భూపట్టాలు ఇవ్వాలని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందించారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామం నుండి నిరుపేద రైతులు ముత్తారం తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గత 80 సంవత్సరాల నుండి పోతారం గ్రామంలో ఉన్న 59 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని ఆ ఊరి గ్రామస్తులు కొందరు ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఆ భూమి 80 సంవత్సరాల నుండి సాగు చేసుకున్నామని మాకు పట్ట ఇవ్వడం లేదని కొందరు అపరిచితులు మాత్రం ప్రభుత్వాలను మోసం చేసి పట్ట చేయించుకొని బ్యాంకులలో రుణాలు తీసుకుంటూ ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ ఫలాలు పొందుతున్నారని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను ఈ అక్రమ పట్టాదారులపై మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గుర్తించి అక్రమ పట్టాలను తొలగించి మోక మీద ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలని ముత్తారం తాసిల్దార్ ని కోరడం జరిగిందన్నారు. దీనికి తాసిల్దార్ సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత భూమి వద్దకు ఆర్ఐని పంపిస్తాను అని మాట ఇవ్వడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు.



## మహిళా సంఘ భవనాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో మంజూరు అయిన మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. కోనాపూర్, వడ్డెర కాలనీ, రేచపల్లి గ్రామంలో, సారంగాపూర్‌లో 10 లక్షల చొప్పున మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సలీం, సర్పంచులు ఆకుల రమేష్, పల్లపు మాధవి బాపిరాజు, బాస మహేష్, అరుణ శేఖర్, ఉప సర్పంచులు కిష్టయ్య, లావణ్య, మల్లేశం, ఎడమల నరేందర్, లచ్చయ్య, మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్, కోల శ్రీనివాస్, మల్లారెడ్డి, శేఖర్ గౌడ్, రాజేశం, సర్పంచులు సొల్లు సురేందర్, మ్యాకల శేఖర్, చిరంజీవి, పుష్పనాథ్, రమేష్, గంగారాం, ఏఈ రాజమల్లయ్య, ఏపిఎం చంద్రకళ, మహిళా సంఘాల సభ్యులు, వార్డు సభ్యులు, అధికారులు, నాయకులు యువత తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ఏర్పాటు




**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం గొర్రెగుండంలో మంగళవారం ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటి ఆధ్వర్యంలో మనోస్ యూనిదాస్ స్పెయిన్ ఆర్థిక సహాయంతో ఫ్లోరైడ్ రహిత మంచి నీటి పథకాన్ని గ్రామ సర్పంచ్ అంజలి, సంస్థ సుపీరియర్ మదర్ అన్సిలతో కలిసి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు సురక్షిత మంచి నీరు త్రాగడం వలన ఆరోగ్యంగా ఉంటారనీ, గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి రోజు వాడాలని ప్రజల ఆరోగ్యమే కాపాడాలనే ఉద్దేశ్యంతో మా సంస్థ గ్రామాలలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిసా, సిస్టర్ ఎలిసి,సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్, మౌనిక ,మాజీ సర్పంచ్ సుంకే లచ్చయ్య, మెరుగు అనిల్, ఉప సర్పంచ్ ఎడ్ల మమత లచ్చయ్య వార్డ్ సభ్యులుసుంకే నర్సయ్య, భైరవేణి పద్మ, మడుగుల మల్లయ్య. (ప్లాంట్ కమిటీ అధ్యక్షులు) కారొబార్ జంబీ గంగాధర్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ తండా పాఠశాలను సందర్శించిన ఎఫ్ఎల్ఎన్ టీం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండా ప్రాథమిక పాఠశాలను జిల్లా ఎఫ్ఎల్ఎన్ టీం సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగాపాఠశాలలో మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజన పథకం అమలు ,విద్యార్థుల విద్యా ప్రగతిని కూడా సమీక్షించారు. అనంతరం తహసీల్దార్ వరప్రసాద్ పాఠశాలను సందర్శించి ఇన్స్పెక్షన్ నివేదికను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.వారి నేర్పు స్థాయిని పరీక్షించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎం. అశోక్, సభ్యులు మహేష్ కుమార్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాపక్షం/సారంగాపూర్ : మహా పుణ్యక్షేత్రమైన శ్రీ అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో అత్యధికంగా 53 లక్షల 97 వేల ఐదు వందల ఇరవై రూపాయలు హుండీ ద్వారా సమకూరింది. ఆరు నెలలకు గాను మంగళవారం ఉదయం నుండి లెక్కించగా నగదు తో పాటు మిశ్రమ బంగారం 125 గ్రాములు,మూడు కిలోల వెండి భక్తుల ద్వారా సమకూరడం, అలాగే నూతన ఆలయం నిర్మాణం తర్వాత మొదటిసారి లెక్కింపు కావడంతో ఆసక్తి నెలకొంది.ఏ లెక్కింపులో చైర్మన్, పర్యవేక్షకులు వేణుగోపాల్ గుప్తా, ఇన్చార్జి ఈవో కె.భూమయ్య, సర్పంచ్ దండు సాయన్న, మాజీ చైర్మన్ కే.మాధవరావు, ఉట్లరాజేశ్వర్, నాయకులు మారుతి, ఆలయ డైరెక్టర్లు పరిసర గ్రామ మహిళలు పాల్గొనగా ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో పర్యవేక్షించారు.

## నందిపేట్ సంత వేలం పాట

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ సంత వేలం ఖరారు అయిందని గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం తెలిపారు. మంగళవారం జరిగిన వేలం ఎండి. మదర్ సంత వేలం ను రూ. 10 లక్షల 9 వేల, రోజువారి సంత రూ. లక్ష 38 వేల కు గాండ్ల సంతోష్లు దక్కించుకున్నారు. న్ నంబర్లలో సంప్ర దిం చాలని సూచించారు

## హనుమాన్ భక్తుల ర్యాలీ

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలం లోని అయిలాపూర్ గ్రామంలో మంగళవారం శ్రీ హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. డిజె శబ్దంతో భక్తులు నృత్యం చేస్తు గ్రామంలో అన్ని వాడల ర్యాలీ తీశారు. భక్తులు, బంధువులు, మిత్రులు ర్యాలీలో పాల్గొన్నారు. తరువాత అన్నదాన సత్రం నిర్వహించారు.

## క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన



ప్రజాపక్షం / కాగజ్ నగర్ : క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, సరైన జాగ్రత్తలు వహిస్తే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని డిఎంహెచ్ఓ డాక్టర్ సీతా రామ్ తెలిపారు. ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్ నగర్ క్షయ యూనిట్ ఆధ్వర్యంలో కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వ్యాధి లక్షణాలు, ముందస్తు పరీక్షల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమయానికి చికిత్స తీసుకుంటే క్షయ నుంచి విముక్తి పొందవచ్చని వివరించారు. రెండు వారాల పాటు దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధి పట్ల అపోహలు వీడి వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ, టిబి యూనిట్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కలిసికట్టుగా పని చేయాలి

డాక్టర్ రాజేంద్రప్రసాద్



ప్రజాపక్షం/నిజామాబాద్ : క్షయ వ్యాధి నిర్మూలనకు సమాజం మొత్తం కలిసికట్టుగా పని చేయాలని ఆర్పి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ బొద్దుల అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకునే ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని ఆర్పి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్పి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ బొద్దుల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ బొద్దుల మాట్లాడుతూ 1882 లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన బ్యాక్టీరియాను కనుగొన్న రోజునుగుర్తు చేసుకుంటూ ఈ దినాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఇంకా లక్షలాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని, సరైన అవగాహన, సమయానికి చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని చెప్పారు. క్షయ వ్యాధి గాలిమార్గంలో వ్యాపించే వ్యాధి కావటంతో దగ్గు, తుమ్ము సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. రోగనిరోధక శక్తి తగ్గడం, పోషకాహార లోపం, మధుమేహం, పొగ తాగడం వంటి అంశాలు క్షయ వ్యాధికి కారణమవుతాయన్నారు. కఫ పరీక్ష, ఛాతీ ఎక్స్రే, సీబీనాట్, బ్రోంకోస్కోపీ, థోరాస్కోపీ వంటి పరీక్షల ద్వారా త్వరగా వ్యాధిని గుర్తించవచ్చని వివరించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు సమాజం మొత్తం కలిసికట్టుగా పని చేయాలని వైద్యనిపుణులు పిలుపునిచ్చారు. క్షయవ్యాధి పట్ల భయపడకుండా అవగాహన పెంచుకోవాలని, రోగులను దూరంగా పెట్టకుండా, వారికి మానసికంగా సాయం చేయడం సమాజ బాధ్యత అన్నారు. క్షయను జయిద్దాం ఆరోగ్యవంతమైన భారతాన్ని నిర్మిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, రోగులు పాల్గొన్నారు.

## చేపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడి ఎన్నిక

ప్రజాపక్షం/ఆర్మూర్ : ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో బుధవారం అన్నికులాల ప్రతినిధులతో కూడిన జనరల్ బాడి సమావేశం నిర్వహించారు.గ్రామ అభివృద్ధి కమిటీ (విడిసి)అధ్యక్షుడు సారంగి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తొలుత గత కమిటీకి సంబంధించిన జమ ఖర్చుల వివరాలను సభ్యులకు వెల్లడించారు.అనంతరం తొమ్మిది కులాలకు చెందిన సభ్యులు ఏకగ్రీవంగా మీసుగు నాగరాజును నూతన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.కమిటీలోని ఇతర బాధ్యుల విషయానికి వస్తే గౌవర అధ్యక్షుడిగా సొక్కం సంజీవ్,ఉపాధ్యక్షుడిగా సూరినీడ దశరథ్, ప్రధాన కార్యదర్శిగా సురకంటి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా శెట్టి శ్రీనివాస్ ఎంపికయ్యారు.అలాగే గౌరవ సభ్యులు బట్టు సురేష్(సూరి అర్ట్స్) ఆగల్లీబీటి పున్ని,పట్నం నడిపి లింగన్న,కంపదండి సాయన్నలను నియమించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మీసుగు నాగరాజు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగాద ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.గ్రామ సర్పంచ్ సారంగి శాంతి కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్న రెడ్డి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,సీనియర్ నాయకుల సహకారంతో అందరినీ సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు స్పష్టం చేశారు.

## నిద్రమత్తులో వాహనాలు నడపవద్దు

ఎస్ఐ రాజేందర్



ప్రజాపక్షం / భీమారం : నిద్రమత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని భీమారం ఎస్ఐ రాజేందర్ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ భీమారం ఎస్ఐ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో ప్రయాణించే వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి సమయంలో పహారా నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిద్రమత్తులో ఉన్న డ్రైవర్లను గుర్తించి వారికి తక్షణమే విశ్రాంతి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్ మాట్లాడుతూ డ్రైవర్లకు ముఖం కడిగించి టీ అందించడంతో పాటు కొంత సమయం వారితో మాట్లాడి నిద్ర మత్తు తగ్గేలా చేస్తున్నట్లు తెలిపారు. అలసటగా ఉన్నప్పుడు వాహనాలు నడపకూడదని, అవసరమైతే విరామం తీసుకోవాలని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భీమారం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలను నెరవేరుస్తున్న ఏకైక పార్టీ బిజెపి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్



ప్రజాపక్షం / దండేపల్లి : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఏకైక పార్టీ బిజెపి మాత్రమేనని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాగసముద్రం గ్రామ ప్రజలు బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించినందుకు కృతజ్ఞతగా, తన సొంత నిధులతో గ్రామంలోని నీటి సమస్య పరిష్కారానికి బోర్ మోటార్ను ప్రారంభించారు. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో సర్పంచ్గా నందుర్క సుగుణ విజయం సాధించడంతో, గ్రామ అభివృద్ధికి పది లక్షల రూపాయలు ఇస్తానన్న తన హామీ మేరకు తొలి విడతగా ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ తన మాట మీద నమ్మకంతో బిజెపి అభ్యర్థిని గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాగుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గ్రామంలోని ఇతర సమస్యల పరిష్కారానికి కూడా తన సొంత నిధులు అందజేసి అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందుర్క సుగుణ, ఉప సర్పంచ్ పుదారి రమణయ్య, ఎర్రం విజేందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం / వాంకిడి : బంబార గ్రామ పంచాయతీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ మంగళవారం శుభారంభం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మంజూరైన 3 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులకు సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణాజీ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం ద్వారా వర్షాకాలంలో ఎదురయ్యే బురద సమస్యలు తొలగి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి వాడలో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి వసతులు కల్పిస్తామని చెప్పారు. ఉప సర్పంచ్ జాదే సంతోష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో బంబారను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గుర్నులే మెంగజి, డికొండ మహేష్, కర్నెత రామచందర్, సెల్వాట్ కార్ పెట్టు, వడై దుర్గాజీ, మెంగు పటేల్, గోపాల్ సోయం, దౌలత్ రావ్, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ చారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతు భరోసా

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్



ప్రజాపక్షం / జన్నారం : తెలంగాణ ప్రజాపాలనలో రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంబరాలు నిర్వహించారు. నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, రైతు భరోసా నిధుల విడుదల ద్వారా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎఎంసి చైర్మన్ దుర్గమ్మ లక్ష్మీ నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, జక్కు భూమేష్, మచ్చ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలోని ఇందని గ్రామ పంచాయతీలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ నాగోసే రమేష్, మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య పర్యవేక్షణలో పశువైద్య సిబ్బంది గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నాగోసే రమేష్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి కీలకమని, గాలికుంటు వంటి అంటు వ్యాధులను నివారించేందుకు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ శరణ్య మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువుల్లో వేగంగా వ్యాపిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకాలు ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువుల యజమానులు తమ పశువులకు టీకాలు వేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలాజీ, గ్రామస్తులు వెంకటేష్, శ్రీను, పందు, శంకర్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఉచిత నైపుణ్య శిక్షణ

ప్రజాపక్షం / జన్నారం : హైదరాబాద్ రాజేంద్రనగర్లోని బ్యాంకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ (బర్డ్) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ నాగ రాజ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2026 ఏప్రిల్ 6 నుండి ప్రారంభమయ్యే ఈ శిక్షణ కార్యక్రమాలు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా రూ పొందించినట్లు పేర్కొన్నారు. ఏసి, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ రిపేర్ తో పాటు మొబైల్ సర్వీసింగ్ రంగాల్లో శిక్షణ అం దించ నున్నట్లు వివరించారు. కోర్సు కాలంలో అభ్యర్థులకు భోజనం, వసతి సౌకర్యాలు ఉచితంగా ఉంటాయన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ప్రాక్టికల్ పరిజ్ఞానం అందిస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న యువత www.bired.org వెబ్సైట్లో పేర్లను న మోదు చేసుకోవాలని లేదా 9398524699, 94949 63976 ఫోన్ చేయాలన్నారు.

## మహేందర్ వేములకు ఉగాది పురస్కారం ప్రధానం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** వైదిక జ్యోతిష్యరంగంలో సేవలు అందిస్తున్న ప్రముఖ జ్యోతిష నిపుణుడు మహేందర్ వేములకు ప్రతిష్టాత్మకమైన జ్యోతిర్వేది బిరుదుతో పాటు ఉగాది పురస్కారం ప్రధానం చేశారు. శ్రీపరాభవ నామ సంవత్సరాది ఉగాది సందర్భంగా హైదరాబాదులోని హోటల్ కినారా గ్రాండ్‌లో విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞాన సంస్థ నిర్వహించిన ఈ వైభవమైన కార్యక్రమంలో జ్యోతిష్య శాస్త్ర అభివృద్ధి, ప్రజలకు మార్గదర్శనం, ఆధ్యాత్మిక సేవలందించడంలో మహేందర్ వేముల చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు. కార్యక్రమానికి ప్రముఖ ఆచార్యులు, జ్యోతి పండితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేముల మహేందర్ మాట్లాడుతూ ఈ గౌరవాన్ని అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింతగా జ్యోతిష్య సేవలు అందించాలని సంకల్పం వ్యక్తం చేశారు

## అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/చొప్పదండి:** మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ నిధుల కింద మంజూరైన 10 లక్షల నిధులతో మురికి కాలువ, సిసి రోడ్డు పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు, ఎంపిడిఒ ఆర్. వేణుగోపాల్, ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు నరేందర్, వంశిక, మమత, ప్రాంచిస్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, సాంబయ్యపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, గ్యాజంగి రాములు, మొగిలి, అశోక్, ఉమేందర్, అకేష్, శంకర్, మల్లయ్య, శ్రీనివాస్, మణెమ్మ, పాల్గొన్నారు.
వార్తకు ఫోటో ఉంది

## ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త బూత్‌స్థాయి నుంచి పనిచేయాలి



**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్క కార్యకర్త బూత్‌స్థాయి నుంచి క్రియాశీలకంగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కోరారు. పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియా న్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బిజెపి పట్టణ శాఖ ఆద్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్, మండల అధ్యక్షుడు మొగిలి మహేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల ల క్ష్మి నారాయణ, ఓదెలు, శ్రీనివాస్ గౌడ్, కరంల్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తెచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి





**ప్రజాపక్షం/కరీంనగర్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల రైతు వ్యతిరేక విత్తన, విద్యుత్ చట్టాలు తెచ్చిందని, బహుళ జాతి సంస్థలకు ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించారన్నారు. రైతాంగాన్ని భూమి నుండి వేరు చేసే కుట్రలు చేస్తుందన్నారు. స్వాతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఇది ముమ్మాటికి కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలే అన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని కొత్తగా తెచ్చారని ఇది ముమ్మాటికి వ్యవసాయ కూలీల కడుపు కొట్టి చట్టమన్నారు. యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని హామీలు కొన్ని నెరవేర్చినప్పటికీ మిగతా హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధత కల్పిస్తేనే మహిళలకు నెలకు 2,500, పెన్షన్ల పెంపు, తులం బంగారం, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్ అందుతాయన్నారు. జిల్లా కేంద్రంలోని డంపుయార్డు సమస్యను పరిష్కరించాలన్నారు. రెండుసార్లు ఎంపిగా ఉన్న బండి సంజయ్ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, జి.రాజేశం, ఎడ్ల రమేష్, డి.నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు




**ప్రజాపక్షం/జగిత్యాల :** ఎఐడిఆర్ఎం జాతీయ కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నా అట్టడుగు వర్గాలైన దళితులు అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితులకు దరి చేరడం లేదన్నారు. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని వివరించారు. తరతరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్ష, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న వర్గాలు దళితులు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్య వైద్య వ్యాపారని రద్దు చేయాలని, ఉపాధి అవకాశాల కోశం దేశ సంపదలో దళితుల వాటా కోసం సమర శంఖం పూరించడానికి ఏప్రిల్ 17,18, వరంగల్‌లో జరిగే రాష్ట్ర రెండో మహాసభలకు జగిత్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో తాళ్లపల్లి లక్ష్మ ణ్ డిహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ కోసం, కుల వివక్షత కుల నిర్మూలన కోసం ఎస్సీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని నిధులు కేటాయించాలని స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాలని కోరారు. అధ్యక్షులుగా మునుగురి హనుమంతు, ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, నారాయణ, మునుగురి గంగనార్షయ్య, తాటి కొండ నరేదార్, మోదుగుపాలి మల్లయ్య, బొమ్మనా పురుషోత్తం, మల్లార్పు నర్షయ్య, ఎన్నుకోవడం జరిగింది. మరో 13 మందిని కార్యవర్గ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# బిఆర్‌ఎస్ విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్‌లో బిఆర్‌ఎస్ విద్యార్థి నాయకులను మంగళవారం అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేశారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేసి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం 10 గంటల వరకు స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని బిఆర్‌ఎస్ నాయకులను పరామర్శించి నగర బిఆర్‌ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేతకాక పోలీసు రాజ్యం తీసుకువచ్చిందని ఆరోపించారు. అసెంబ్లీలో మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు ప్రజల పక్షాన అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేవలం డైవర్షన్ పాలిటిక్స్ నడుపుతున్నారని విమర్శించారు. ప్రతి ఏటా రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. శాతవాహన యూనివర్సిటి బిఆర్‌ఎస్‌వి ఇంచార్జి చుక్క శ్రీనివాస్, బిఆర్‌ఎస్ వి నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, కార్పోరేటర్ గడ్డి ప్రదీప్ యాదవ్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, గణేష్, దినేష్, సతీష్ తదితరులున్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షునిగా ఓదెలు



**ప్రజాపక్షం/శంకరపట్నం :** తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల అధ్యక్షునిగా ఆరెపల్లి ఓదెలు, ఉపాధ్యక్షులుగా దండు సమ్మయ్య, కలకుంట్ల సాగర్‌లను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాదాసి ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గజ్జెల కాంతం ఆదేశం మేరకు మొలంగూర్ శివారులో శ్రీలక్ష్మి ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాలులో అంబేద్కర్ యువజన సంఘం మండల సమావేశాన్ని నిర్వహించి నూతన సంఘాన్ని సభ్యుల ఏకగ్రీవ తీర్మాణంతో సమావేశంలో నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దాసారపు భద్రయ్య, రామగిరి రాములు, కనకం సూరయ్య, బండారి స్వప్న, తిరుపతి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు బొజ్జ రవి, మైసాని మనోహర్, మైనాల నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య, అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, జిల్లా మండల సీనియర్ నాయకులు కిష్టయ్య, సతీష్, శ్రీనివాస్, నరసయ్య, శంకర్, భాస్కర్, నాగయ్య, చంద్రమౌళి, శ్రీనివాస్ , సమ్మయ్య, సంపత్, సామి, రవి, రాజ్‌కుమార్, మహేష్ తదితరులున్నారు.

## మత్తు పదార్థాల వినియోగంపై ఆందోళన

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** గంజాయి తదితర మాదకద్రవ్యాల వినియోగం పల్లె పల్లెకు విస్తరిస్తోందని టిపిసిసి సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి మెట్‌పల్లిలోని విలేకరులతో మాట్లాడుతూ, విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఏజెన్సీ ప్రాంతాల నుంచి గంజాయి సరఫరా విస్తృతంగా జరిగిందని, అప్పటి ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితికి కారణమని విమర్శించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసు మత్తు పదార్థాల వినియోగాన్ని బయటపెట్టిందని అన్నారు.రాష్ట్రంలో గంజాయి దందాను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని, దీనిని సామాజిక రుగ్మతగా భావించి ప్రజాప్రతినిధులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను చైతన్యవంతం చేయాలని కోరారు.

## వెధిరలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/రామడుగు :** మండలంలోని వెధిర గ్రామ పరిధిలోని పోచమ్మ వాడ కాలనీలో ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఫాతిమా నగర్ ఆడోరేషన్ సొసైటీ మదర్ అనీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, ఉపసర్పంచ్ దుద్యాల రాజిరెడ్డి, సొసైటీ ప్రతినిధులు సిస్టర్ జీసస్, మద్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, మౌనిక, రమేష్ లతో పాటుగా పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తులకు సర్పంచ్ అన్న ప్రసాదం

సర్పంచ్ ఎండి మోయిస్

**ప్రజాపక్షం/రామడుగు :** మండల కేంద్రం లోనీ హనుమాన్ భక్తుల కోసం షాపురం గుడి వద్ద స్థానిక సర్పంచ్ ఎండి మోయిస్ అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హనుమాన్ మాలధారణ చేసిన స్వాములకు అన్న ప్రసాదానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని సర్పంచ్ మొయిస్ అన్నారు. భక్తి, సమానత్వం మానవత్వం కుల మతాల కంటే గొప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్, భక్త బృందం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో రూ.36,198 ఆదాయం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం భక్తుల రద్దీ అధికంగా నమోదైంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా టికెట్ల ద్వారా రూ.29,900 ఆదాయం లభించగా, హుండీలు విప్పి లెక్కించగా రూ.6,298 వచ్చినట్లు అధికారులు తెలిపారు. మొత్తం ఆదాయం రూ.36,198గా నమోదైంది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్‌రావు, కూకట్ల రాజేందర్, మైత లక్ష్మి పాల్గొన్నారు. మెట్‌పల్లి పోలీసులు ట్రాఫిక్ సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కె. కాంతరెడ్డి తెలిపారు.

## ఆలయాల్లో పారిశుద్ధ్య చర్యలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీరాముని కళ్యాణం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ శ్రీకోదండ రామాలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ పనులను చైర్మన్ మైలారపు లింబాద్రి పర్యవేక్షించారు. అలాగే 12వ వార్డు అర్బన్ కాలనీలో మిషన్ భగీరథ నీటి సరఫరా సమస్యపై పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని అన్ని దేవాలయాల్లో శుభ్రత చర్యలు చేపట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు నాయకులు ముఖీమ్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ కోసం ఇక్కట్లు.. బారులు తీరిన వినియోగదారులు



**ప్రజాపక్షం/మల్లాపూర్:**మండల కేంద్రం లోని సోమగిరి ఇండియన్ గ్యాస్ ముందర మంగళవారం వంట గ్యాస్ కోసం వినియోగదారులు పెద్ద ఎత్తున బారులు తీరారు. బుకింగ్ చేసుకున్నప్పటికీ గత ఐదు రోజుల నుండి స్టాక్ రాకపోవడంతో నిరాశకు గురైన వినియోగదారులు మంగళవారం స్టాకు రావడంతో ఒక్కసారిగా గ్యాస్ ఆఫీస్ ముందు క్యూ కట్టి బారులు తీరారు. కాగా ఇబ్బందులు లేకుండా పోలీసుల సమక్షంలో వంట గ్యాస్‌ను పంపిణీ చేశారు.

## విద్యార్థిని అభినందించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల స్థాయిలో జరిగిన టిఎన్ రీడింగ్ ఛాంపియన్ పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో బహుమతి సాధించి,జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన పందుల శ్రీనిధి అనే విద్యార్థిని సర్పంచ్ గడ్డం రాజేశం అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మారుమూల గ్రామమైనపెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం జిల్లెల్లపల్లి పాఠశాలకు చెందిన పందుల శ్రీనిధి విద్యార్థిని పోటీలో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.అలాగే మండల విద్యాధికారి హరి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్ తోపాటు అధ్యాపక బృందాన్ని సర్పంచ్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష ఆదరణ

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీ కనక సోమేశ్వర మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష ఆదరణ లభించిందని క్లబ్ మండల అధ్యక్షుడు రేవెల్లి తిరుపతి అన్నారు. కాగా రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యుల చే పరీక్షలు జరిపించగా సుమారు 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 60 మంది కి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి విస్తరింప చేయాలని హాజరైన లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ శ్రీనివాస్ మల్లాపూర్ ఎస్సై అనిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ,మెట్పల్లి అధ్యక్షుడు శ్రీనివాసరావు, ముద్దం ప్రసాద్ గౌడ్, కోశాధికారి,మిల్కా నవీన్ రెడ్డి, గడ్డం లక్పతి రెడ్డి, డాక్టర్ మండ స్వామి , నల్ల ప్రవీణ్, నాగేష్ రేకుర్తి కంటి వైద్యులు,తదితరులు ఉన్నారు.



# అక్రమ గ్యాస్ తనిఖీల్లో రెవెన్యూ అధికారులు విఫలం

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్



**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని మున్సిపాలిటీలో హోటల్స్, రెస్టారెంట్, టిఫిన్స్ సెంటర్లో,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో వాణిజ్య సిలిండర్ ను వాడకుండా గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ను వాడుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ అన్నారు.మంగళవారం వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గృహ నివాసాలకు వినియోగించాల్సిన వంటగ్యాస్ పక్కదారి పడుతున్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్టు అధికారులు వ్యవహరిస్తున్నట్లు, సొర చేపను వదిలి చిన్న చేపను పట్టినట్లుగా పెద్ద హోటల్లను ను వదిలి చిన్న హోటల్స్‌పై తనిఖీలు నిర్వహించి చిరు వ్యాపారును ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. బస్టాండ్ సమీపంలో ఒక హోటల్లో అక్రమ గ్యాస్ సిలిండర్ల వాడకం కనబడుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తనిఖీలు నిర్వహించడానికి వెనకడుగు వేస్తుందని, యథేచ్చగా రెవెన్యూ అధికారులకు కనబడే లాగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్న హోటల్ కానీ దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఇతర హోటల్స్ పైన దాడి చేసిన సంఘటనలే లేవు గ్యాస్ వినియోగం అంతా ఆన్‌లైన్ అయినా మోసాలు మాత్రం ఆగడం లేదని, వ్యాపారుల వద్ద డొమెస్టిక్ సిలిండర్లు కళ్లేదుటే కనిపిస్తున్న రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడరు గ్యాస్ దొరకని నెపంతో కొన్ని హోటల్స్ లో ఒక టిఫిన్ కు యాభై రుపాయలకు కి పైగా వసూలు చేస్తున్నారు యథేచ్ఛగా గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండరర్లు వినియోగిస్తున్న సంబంధిత రెవెన్యూ అధికారుల చర్యలు శూన్యమనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నిష్పక్షపాతంగా అన్ని హోటల్స్ పైన తనిఖీలు నిర్వహించి పేదలకు అందే సబ్సిడీ గ్యాస్ తప్పుదారి పట్టకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# జిల్లా స్థాయిలో ఛాంపియన్స్‌గా నిలిచి పెద్దపల్లికి పేరు తేవాలి

### ఎంఇఒ సురేందర్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ :** ఇటీవల కాంప్లెక్స్ స్థాయిలో జరిగిన రీడింగ్ కంపిటేషన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. పెద్దపల్లి బాలుర ఉన్నత పాఠశాల సమావేశ మందిరం లో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కు మార్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎ ంఇ ఒ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి పెద్దపల్లి మండలంకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇంగ్లీష్, తెలుగు రీడింగ్‌లలో జూనియర్, సీనియర్ విభాగలలో మండల ఛాంపియన్స్‌గా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన కె, వైష్ణవి, ఈ. కోమలి (ఎంపీ యుపిఎస్ అమర్‌నగర్,పెద్దపల్లి) ఏ.సాత్విక (ఎంపీపీఎస్ ఆపన్న పేట) బి.దక్షధ్వి (ఎంపీపీఎస్ రాఘవాపూర్)లకు మెమెంటోలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమం లో అప్పన్నపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్.పురుషోత్తం, ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంలు నర్సింగరావు, సతీష్‌బాబు, ఆర్‌పిలు పద్మజ రాణి, అరుణ, నవనీ త, భాగ్యలక్ష్మి ,సిఆర్‌పిలు బాలసాని వెంకటేశం, సుందరగిరి శ్రీనివాస్, శ్రీలత, ఈ.శ్రీనివాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇటుకలబట్టిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తు ఎంతోమంది మరణాలకు కారణం అవుతున్న ఎస్.ఎస్.బి ఇటుకబట్టిపై చర్యలు తీసుకోవాలని బోయిన్ పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలతక్రాంతి కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిపై గంగాపురి బొయిన్‌పేట్ ప్రధాన రహదారి మధ్యలో ఉన్న ఇటుక బట్టి యజమాని కనీస నిబంధనలు పాటించడం లేదని, దీంతో అనేక అనర్థాలు ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని, ఇటుక బట్టికి కావాల్సిన బొగ్గును అనుమతి లేకుండా అక్రమంగా తీసుకువచ్చి ఇటుక బట్టీలో వాడుతున్నారని, ఇన్ని సంవత్సరాలనుండి బొగ్గు కొనుగోలు ఎక్కడ చేస్తున్నాడు వాటి అనుమతి పత్రాలు ఉన్నాయా లేదా దయచేసి తనిఖీ చేయండి, అలాగే ఇటుక తయారీకి కావలసిన మట్టి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారో వాటి వివరాలను కూడా పరిశీలించాలని ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని బట్టి ఉండడంతో వాయు కాలుష్యం ఏర్పడి వాటి నుంచి వచ్చే బూడిద రేణువులు కళ్ళల్లో పడి ఇప్పటికి వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరగడమే కాకుండా పదుల సంఖ్యలో మరణాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గంగాపురి నుండి బొయిన్ పెట్ కు ఇటివల బొక్కలవాగు మీదుగా ప్రభుత్వం భారీ బ్రిడ్జి మంజూరు చేశారు.ఈ ఇటుక బట్టి వలన బ్రిడ్జి పనులకు ఆటంకాలు కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు చాల ఉన్నాయి. కాబట్టి వీటన్నిటిని పరిగణంలోకి తీసుకొని ఎంతో మంది మరణాలకు కారణమైన ఈ ఇటుక బట్టి పర్మిషణ్ తక్షణమే రద్దు చేసి అక్కడి నుండి తొలగించవలసిందిగా కలెక్టర్ ని బొయిన్ పెట్ ప్రజల తరుపున వేడుకోవడం జరిగిందని కౌన్సిలర్ తెలిపారు.

# మొగిలిపేట గ్రామాభివృద్ధి అధ్యక్షుడిగా ప్రసాద్

**ప్రజాపక్షం/మల్లాపూర్:**మండలంలోని మొగిలిపేట గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా జేల్లా ప్రసాద్ మంగళవారం ఎన్నికయ్యారు. మంగళవారం గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నిక జరుపగా ప్రసాద్ ను ఎన్నుకున్నారు. తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్న కుల సంఘాల సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ముందుంటానని అన్నారు. కాగా ప్రసాద్ ఎన్నికపై గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జాగ్రత్తలు పాటిస్తే క్షయ వ్యాధి నివారణ సాధ్యం

**ప్రజాపక్షం/ముత్తారం :** జాగ్రత్తలు పాటిస్తే క్షయ వ్యాధిని నయం చేయవచ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాకారి అమరేందర్ రావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి (టీబీ) నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వాసుపత్రి నుంచి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. అనంతరం క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధిని నివారించవచ్చన్నారు. క్షయవ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అది పక్కవారిని కూడా కబళిస్తుందని తెలిపారు.క్షయవ్యాధి నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయవ్యాధి పూర్తిగా తగ్గిపోతుందని చెప్పారు. దీంతోపాటు పౌష్టికాహారం కచ్చితంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఐదవ వార్డులో కనీస సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :**ఐదో వార్డులో ప్రజల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఐదవ వార్డ కౌన్సిలర్ గుజ్జుల కుమార్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కు విన్నవించారు. మంగళవారం రోజున 5 వార్డ్ కు సంబంధించి మిషన్ భగీరథ కొత్త పైపులైన్లు మరియు నల్ల కనెక్షన్ల,రోడ్లు, డ్రైనేజీలు గురించి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఏఈ సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో ప్రజల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని కమిషనర్ ను కోరారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఐదవ వార్డుకు సంబంధించి సమస్యలను త్వరలోనే సిబ్బందితో చర్చించి పరిష్కరిస్తామని కౌన్సిలర్ గుజ్జుల కుమార్ కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రమాకాంత్, అనిల్, వార్డ్ ఆఫీసర్ అరవింద్,పిడుగు సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఒసి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన గడ్డం రవికి 1,50,000 వేల ఎల్.వో. సి చెక్కును అందించారు.ముత్తారం గ్రామానికి చెందిన గడ్డం రవికి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన ( 1,50,000 ఎల్ వో సి) నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా వెంటనే సీఎంఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1,50,000 (లక్ష 50 వేల) ఎల్‌ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.చికిత్స కోసం లక్ష యాభై వేల ఎల్‌ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి,చోప్పరి సదానందం కి రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గంగ గౌరీశ్వర ఆలయ హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం /మల్లాపూర్:**మండలంలోని వివి రావు పేట గోదావరి నది తీరాన ఉన్న గంగా గౌరీశ్వర ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం చేపట్టారు. కాగా ఈ లెక్కింపులో నగదు రూపంలో ఒక లక్ష మూడువేల 263 రూపాయలు మిశ్రమ బంగారం 38 గ్రాములు, మిశ్రమ వెండి ఒక కిలో వరకు వచ్చినట్లు దేవదాయశాఖ అధికారులు తెలిపారు. పాల్గొన్న వారిలో వేంపల్లి సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్, వెంకట్రావు పేట సర్పంచ్ కనుముల వెంకటేష్, ఆలయ మాజీ చైర్మన్ ఏలాల కృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు రంజిత్ సురేష్,దేవాదాయ శాఖ అధికారులు,గ్రామస్తులు తదితరులు నాలుగ్లు బుచ్చిరాజు, దేవమ్మ, కనకయ్య, చల్ల ఓదెలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ విజేతలకు సన్మానం



ప్రజాపక్షం/ ఉట్నూర్ : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థులను ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విజేతలకు పతకాలు తొడిగి అభినందించారు. క్రీడాకారులతో పాటు వారిని తీర్చిదిద్దిన కోచ్ ఎస్. శివకృష్ణకుమార్‌ను కూడా సత్కరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. గిరిజన విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎదిగి పతకాలు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడి జాదవ్ అంబాజీ, డీఈఓ జి. చందన్, ఏపీవో పివిటిజి ఆత్రం భాస్కర్, ఏసీఎంఓలు జగన్, ఉద్ధవ్, లక్ష్మయ్య, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, జిసిడిఓ ఛాయా, జై హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వ గ్రామంలో ఎంపీఓ పర్యటన



ప్రజాపక్షం/దిల్వార్‌పూర్ : నిర్మల్ జిల్లా దిల్వార్‌పూర్ మండల పరిధిలోని కల్వ గ్రామంలో మంగళవారం ఎంపీఓ గోవర్ధన్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని,నిర్వహించారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి,నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంపై పలు సూచనలు చేశారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,అంగన్‌వాడీ కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం / రెబ్బన : రెబ్బన మండలంలోని రాజారాం గ్రామ పంచాయతీ పరిధి చిలకమేరీ గూడెం ఓరుగంటి వాడలో నూతన సిసి రోడ్డు పనులను సర్పంచ్ పూదరి లక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం నిధుల నుండి రూ.10 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ పూదరి లక్ష్మి పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు ఓరగంటి గణేష్, మల్లేష్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెంచికల్‌పేటలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : ప్రజలకు మెరుగైన వైద్య, విద్యా సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. మంగళవారం పెంచికలపేట్ మండలంలో ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ సంస్థల పనితీరును సమీక్షించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల నిల్వలు, ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలించారు. రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసి విద్యార్థుల హాజరు, మెనూ, వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన పోషకాహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బొంబాయిగూడ గ్రామంలోని ఆదర్శ అంగన్వాడీ కేంద్రం, ప్రాథమికోన్నత పాఠశాలను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. గర్భిణులకు సమయానికి పోషకాహారం అందించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, సులభ పద్ధతుల్లో బోధన చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థ్యాల పెంపే లక్ష్యంగా బోధన

### కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ప్రభుత్వ బడుల్లో, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలనే లక్ష్యంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వారితో మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం వల్ల మధ్యాహ్నం నుంచి పాఠశాలకు సెలవు ఉంటుందని, మధ్యాహ్నం వేళల్లో ఎండ అధికంగా ఉన్నందున విద్యార్థులు బయట తిరగకుండా ఇళ్లలోనే ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరు చక్కగా చదువుకోని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.భోజనశాల లేదన్న విషయం విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కలెక్టర్ భోజనశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఉపాధ్యాయులతో మాట్లాడుతూ,ప్రతిరోజు విద్యార్థులందరికీ ప్రతిరోజు శుచి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు.పిల్లలకు ఎటువంటి సమస్యలు కలగకుండా చూసుకోవాలని వివరించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ,ఇప్పటివరకు పూర్తయిన పరీక్షలు,ఇంకా మిగిలి ఉన్న పరీక్షల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పరీక్షలన్నీ విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు.పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.పరీక్షలపై ఎటువంటి భయం అవసరం లేదని,ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు.ఈ తనిఖీలలో డీఈవో భోజన్న,తహసిల్దార్ సంధ్యా రాణి,ఎంపీడీవో లక్ష్మి కాంత రావు,సర్పంచ్ సాయన్న, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### ఎఐటియుసి రాష్ట్ర నాయకుడు కుంటాల రాములు



ప్రజాపక్షం/ ఆదిలాబాద్ రూరల్ : ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షంలో విధులను బహిష్కరించి సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కుంటాల రాములు హెచ్చరించారు. మంగళవారం రిమ్స్ ప్రాంగణంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షురాలు ఈ. ఉమ అధ్యక్షతన కార్మికుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుంటాల రాములు, యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈ. ఉమ మాట్లాడుతూ ... రిమ్స్‌లో ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు మారుతున్నా కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలిగా ఎ.అనసూయ, అధ్యక్షురాలిగా కే. శోభ, ప్రధాన కార్యదర్శిగా ఈ. ఉమ, సహ కార్యదర్శులుగా కోల మోహన్, శాంత, ఉపాధ్యక్షులుగా పుష్పలత, ప్రమోద్, కోశాధికారిగా పోసాని ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సారిక, సునీత, లక్ష్మి , విజయలను ఎన్నుకున్నారు.

# కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/నిజామాబాద్ : నేత్ర సమస్యలను అశ్రద్ధ చేయకూడదని శరీర అవయవాలలో అత్యంత ప్రధానమైన కంటి చూపును ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో బోర్గాం(పి) ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్‌లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా దృష్టిలోపంతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్యఅతిథిగా విచ్చేసి బాలబాలికలకు కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి చూపు మందగించకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆకు కూరలు, క్యారెట్ వంటి వాటిని ఆహార పదార్థాలలో భాగం చేసుకోవాలని సూచించారు. తగిన వ్యాయామాలు, సరైన ఆహారపు అలవాట్లతో ఆ సమస్యలను అధిగమించావచ్చని కలెక్టర్ వెల్లడించారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు వీలుగా జిల్లాలో సుమారు 70 వేల మంది వరకు విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 41 వేల మందికి కంటి పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగస్వామ్యవుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీయంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీయంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అశ్విని, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ పీఓ డాక్టర్ సుజాత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆజ్మల్, ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురుకృపా కళాశాల విద్యార్థులకు క్లినికల్ ట్రైనింగ్ అనుమతి



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం.ఎల్.టి.ఎం.పి.హెచ్.డబ్ల్యూ(ఫిమేల్)కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఒక సంవత్సరపు కాల పరిమితితో కూడిన క్లినికల్ ట్రైనింగ్ కు అనుమతి తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ద్వారా అనుమతి లభించిందని బైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ యు.కాశీనాథ్ తెలిపారు.అలాగే ఒక సంవత్సర క్లినికల్ ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్ ప్రభుత్వ ఏరియా బోర్డులో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనుమతి లభిస్తుందని తెలిపారు.వీరితోపాటు గురుకృపా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్యం రామకృష్ణ గౌడ్,కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,ట్రైనింగ్ విద్యార్థుల ఉన్నారు.

# ఉట్నూర్ డివిజన్ వార్షిక ప్రణాళిక ఖరారు



ప్రజాపక్షం/ ఉట్నూర్: గిరిజన సహకార సంస్థ ఉట్నూర్ డివిజన్ పరిధిలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.176.20 కోట్లతో వార్షిక ప్రణాళిక ప్రతిపాదనలను ఖరారు చేశారు. మంగళవారం ఉట్నూర్ డివిజన్ కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ... ఖరారు చేసిన ప్రతిపాదనలను తుది ఆమోదం కోసం జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో చిన్న తరహా అటవీ ఫలసాయం సేకరణతో పాటు ధాన్యం, మొక్కజొన్న, సోయా వంటి వ్యవసాయ ఉత్పత్తుల సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని డీఆర్‌డిపోల ఆధునీకరణపై దృష్టి సారిస్తున్నామని, నూతన డిపోల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. డిపోలలో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచి గిరిజనులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్లు సంతోష్‌కుమార్, తారాచంద్, శ్రీనివాస్, రమేష్, మనోహర్, లక్ష్మణ్, సిబ్బంది లింబారావు,సత్యనారాయణ, సంతోష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



ప్రజాపక్షం/మోర్తాడ్ : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని దొన్‌పాల్ గ్రామంలో గల పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని దొన్‌పాల్ గ్రామ సర్పంచ్ బాజమ్మ ప్రారంభించారు. అనంతరం పశువైద్య అధికారి డాక్టర్ గౌతమ్ రాజు మాట్లాడారు. ప్రభుత్వం ముదస్తు చర్యల్లో భాగంగా పశువులకు గాలికుంటు నివారణ టీకాలను పంపిణీ చేస్తుందన్నారు. పాడి రైతులు ఈ టీకాలను సద్వినియోగం చేసుకొని పశువులకు ఎలాంటి జబ్బులు రాకుండా కాపాడుకోవాలని సూచించారు. 197పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇవ్వామని గౌతమ్ రాజుత ఎలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మోర్తాడ్ మండల అధ్యక్షులు రాములు, ఉప సర్పంచ్ సాయి కుమార్, వీడీసీ, పాడి రైతులు పర్సా రాజేందర్, శ్రీనివాస్ గౌడ్, దేసం రాజేందర్, అశోక్, రమేష్, దేవేందర్, దేవీదాస్ పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ : మండలంలోని సిర్గాపూర్ గ్రామానికి చెందిన షేక్ జావిద బేగం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. జావిద బేగం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చిట్యాల శాఖ యందు పిఎంజె జెవై లో రూ.436 ఇన్సూరెన్స్ చేయడం జరిగింది.కుటుంబ సభ్యులు బ్యాంకులో సంప్రదించడంతో మేనేజర్ పాండు ఇన్సూరెన్స్ ను క్లెయిమ్ చేసి, రూ.2లక్షల ప్రమాద బీమా చెక్ని భర్త అయినటువంటి షేక్ ఫకీర్ కు అందించారు. మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక ఖాతాదారుడు పి.ఎం.జె.జెవై ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్‌లు రామకృష్ణ, మహేందర్, ఎఫ్ఓఎస్(ఆర్ఓ) హరీష్, బ్రాంచ్ సిబ్బంది, ముజంబిల్, సరిత కస్టమర్ సర్వీస్ పాయింట్ సిబ్బంది రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## వెల్‌నెస్ ఆస్పత్రి సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/నిజామాబాద్ : పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలందించడంలో వెల్‌నెస్ యాజమాన్యం సేవలు అభినందనీయమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కవితారెడ్డి అన్నారు. మంగళవారం కవితారెడ్డిని వెల్‌నెస్ ఆస్పత్రి డైరెక్టర్ అసద్‌ఖాన్, సుమన్‌కుమార్‌గౌడ్, వివేకానందరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవితారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులలో అందుతున్న వైద్య సేవలు, ప్రైవేట్ ఆస్పత్రిలో అందించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత వైద్యాన్ని అందించడం గొప్ప విషయమన్నారు. దీంతో పాటు బడుగు, బలహీన వర్గాలకు, పేద ప్రజలకు దృష్టిలో ఉంచుకుని ఫ్యామిలీ హెల్త్ కార్డు సేవలు అందుబాటులో తీసుకురావటమే కాకుండా రూ.50 వేలు విలువ గల హెల్త్ కార్డులను ఉచితంగా అందజేయటం వైద్యపరంగా ఒక చరిత్రలో నిలిచిపోయేలా ఉందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ వినోద్‌కుమార్, ఆపరేషన్ మేనేజర్ హరికృష్ణగౌడ్, రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

## మంత్రి జూపల్లితో ఆడే గజేందర్ భేటీ

ప్రజాపక్షం/బోథ్ : బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మంగళవారం హైదరాబాద్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.బోథ్ పట్టణ కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు కోసం మంత్రి చేసిన కృషికి కృతజ్ఞతగా ఆడే గజేందర్ ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు.ఫైర్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా అత్యవసర సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఉపయోగపడుతాయని తెలిపారు.ఆయన వెంట నాయకులు తుల అరుణ్,జెల్మే పాండురంగ్,భూమన్న తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులను విస్మరిస్తున్న ప్రభుత్వం



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వికలాంగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. మంగళవారం హైదరాబాద్ గన్ ఫౌండ్రీ వద్ద అన్ ఎంప్లాయిడ్ డిసేబుల్డ్ అసోసియేషన్ ఆఫ్ యూత్ నిర్వహించిన ఛలో అసెంబ్లీ ముట్టడికి బిజెపి ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడిచినా మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు ఎలాగో పూర్తి స్థాయిలో జరగడం లేదు, కనీసం వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రధానంగా వీరికి స్కూటీ అందజేస్తామని చెప్పి విస్మరించారన్నారు. స్వయం ఉపాధి కింద ఇస్తున్న రూ. 50 వేలు ఋణం ఏ మాత్రం సరిపోవడం లేదని, దీన్ని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ముందు పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పటేల్, దివ్యాంగ వికలాంగులు పాల్గొన్నారు.

## మండలంలో గ్యాస్ కొరత .. వినియోగదారుల ఇబ్బందులు



ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రంగా మారడంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిలిండర్ బుక్ చేసిన మూడు రోజులైనా సరఫరా అందకపోవడంపై మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత జటిలంగా మారింది. గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత డెలివరీపై ఏజెన్సీల నుండి స్పష్టమైన సమాచారం లేకపోవడంతో రోజువారీ వంట పనులకు అంతరాయం కలుగుతోందని వినియోగదారులు వాపోతున్నారు. సిలిండర్లు సకాలంలో అందకపోవడంతో చేసేదేమీ లేక ప్రత్యామ్నాయంగా కట్టెలతో వంట చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రవాణా సమస్యలు సరఫరా లోపాల వల్లే ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలని,ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం నిర్మల్ కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించారు.బడ్జెట్‌లో విద్యకు కేవలం 8.22 శాతం నిధులు కేటాయించడం సరికాదని,దీనిని 20 శాతానికి పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు.పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థుల నమోదు పడిపోతున్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన పీఆర్సీ ఫిట్మెంట్‌ను ప్రకటించాలని కోరారు.పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల పెన్షనరీ ప్రయోజనాలు,పెండింగ్ బిల్లులు,డీఏలను వెంటనే విడుదల చేయాలని,సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థను రద్దు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని,కేజీబీవీ,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి,ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ విష్ణు యాజమాన్యం క్షయ అవగాహన కార్యక్రమం భేష్




ప్రజాపక్షం/నిజామాబాద్ : శ్రీ విష్ణు యాజమాన్యం క్షయ అవగాహన కార్యక్రమం నిర్వహించడం భేష్ అని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ రమణేశ్వర్, ఐఎంఎ బృందాన్ని అభినందిస్తున్నామని నగర మేయర్ ఉమారాణి అన్నారు. అవగాహన లోపంతోనే ఎంతో మందికి ఈ వ్యాధి సోకుతుందని డాక్టర్ రమణేశ్వర్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా డాక్టర్ రమణేశ్వర్ డైరెక్టర్ శ్రీ విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రమణేశ్వర్, ఐఎంఎ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీవిష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణంలో సంయుక్తంగా క్షయ వ్యాధి అవగాహన, నివారణ సూచనలు లక్షణాలపై కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ అవగాహన కార్యక్రమ ముఖ్య సందేశం మేము క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలిస్తామనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించబడిందని, ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ ఉమారాణి రమేష్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. క్షయ వ్యాధిపై అవగాహన నిర్లక్ష రాస్యుల్లోనూ పారిశుధ్య కార్మికులు, దినసరి వేతన కూలీలలో ఎక్కువగా వ్యాపిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. సమాజంలో ఇంకొద్ది మంది ఈ వ్యాధి బారిన పడి సరైన సమయంలో వైద్యులను సంప్రదించక వ్యాధి ముదిరిన తర్వాత డాక్టర్ దగ్గరికి వెళ్లటంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేసే వైద్యులు చాలా అరుదని, ఇలాంటి వారితోనే వైద్య వృత్తికి గౌరవం పెరుగుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమారాణికి డాక్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యబృందం శాలువ, పూలమొక్కతో పాటుగా జ్ఞాపికను ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ విష్ణు హాస్పిటల్ వైద్యుల బృందం ఆస్పత్రి మేనేజ్‌మెంట్ పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : నస్పూర్ పట్టణ కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ ఆరోపించారు. వేసవికాలం దృష్ట్యా ప్రభుత్వం అన్ని విద్యా సంస్థలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సన్నీ గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు ఒంటిపూట బడులు నిర్వహించి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇంటికి పంపిస్తుంటే, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల యాజమాన్యం మాత్రం కేవలం విద్యార్థులను పంపించి ఉపాధ్యాయులను సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉంచుతోందని విమర్శించారు. వెంటనే మండల విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని పక్షంలో పాఠశాల ఎదుట ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో వార్షికోత్సవం



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.వివిధ క్రీడలు,పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి,వైస్ చైర్మన్ మిర్జా ఇద్రీస్ బేగ్,ఎంఈఓ సుభాష్,ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జామెట్రీ బాక్సుల పంపిణీ



ప్రజాపక్షం/ఎడపల్లి : ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో మంగళవారం సర్పంచ్ సుంచనకోట అనురాధ కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న సుమారు 50మంది నిరుపేద విద్యార్థులకు సర్పంచ్ ఉచితంగా జామెట్రీ బాక్సులను అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ కిషన్ గౌడ్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకూడదనే ఉద్దేశ్యంతో తమ సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. తమకు అవసరమైన విద్యా సామాగ్రిని అందించిన సర్పంచ్ కుటుంబ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వరదా గౌడ్, గ్రామ పెద్దలు విజయ్ గౌడ్, కార్తీక్, మిద్దె చిన్నయ్య, తాహెర్, సత్యనారాయణ, సుదర్శన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం తైబజార్ వేలం

ప్రజాపక్షం/ పిట్లం: పిట్లం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం తైబజార్ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో బాన్సువాడకు చెందిన నాటకారి రాజేష్ అనే వ్యక్తి 14.21 లక్షలకు వేలంపాటలో తైబజార్ దక్కించుకున్నాడు. పశువుల దాఖలుకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధర పలకకపోవడంతో పశువుల సంత వేలంను వాయిదా వేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వేలం పాట కార్యక్రమంలో గ్రామపెద్దలతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి బలరాం, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో లక్ష్యాన్ని సాధించాలి

శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునుగంటి శ్రీనివాస్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో వంద శాతం వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేలా అధికారులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునుగంటి శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం ఏరియాలోని ఆర్కె 5 ఇంక్లైన్ గనిని ఆయన సందర్శించి అండర్ గ్రౌండ్ లోని పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 5ఎ సీమ్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్‌లో ఉత్పత్తి తీరుతెన్నులను అధికారులతో కలిసి సమీక్షించారు. 5ఎ సీమ్ నార్త్ సైడ్ లో అదనపు బొగ్గు వెలికితీసే అవకాశం ఉండటంతో గని జీవితకాలం మరో రెండేళ్లు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య, మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, రక్షణ అధికారి శివయ్య, ఇంజనీర్ శ్యామ్ కుమార్, సర్వేయర్ ఏ. సంపత్, మైనింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.